APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 30 - 05 - 2025 | సంపుటి : 15 | సంచిక : 295 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



జూరాలకు అప్పుడే వరదపోటు 2 లో..





భారత్ బ్రహ్మోస్‌తో దెబ్బతిన్నాం 2 లో..

# బేటాబేటీ! వాడివేడి!!







- ముదిరి పాకానపడ్డ కెసిఆర్ ఫ్యామిలీ రాజకీయాలు
- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
- బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కెసిఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ బిజెపికి గొడుగుకిందకు చేరుస్తున్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై

మిగతా 2వ పేజీలో..

# ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ







- గద్దర్ అవార్డుల ప్రకటన
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యరు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటిం చింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని

మిగతా 2వ పేజీలో..



## నీచ రాజకీయాలు బిజెపికి రావు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే.. పదినెలల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపై తనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి

2 లో..

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం



- రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది
- ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ
- ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు
- బెంగాల్ ర్యాలీలో మమతపై విరుకుపడ్డ ప్రధాని మోడీ

**కోల్‌కతా- నీలగిరివార్త :**
ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని


మిగతా 2వ పేజీలో..



## రావు రాకకు మూడు రోజులు!

- ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు
- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

2 లో..



## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహ సకల సౌకర్యాలు
- నేరాలు చేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి

2 లో..



## ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది

- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్

2 లో..

# యుద్ధం ఎందుకు ఆపారు



- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు
- యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు
- గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు
- ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు
- జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**మేడ్చల్- నీలగిరివార్త :**
పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. 4రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని, యుద్ధం ఆపేసినప్పుడు ఎందుకు పిలవలేదని ప్రశ్నలవర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామ ని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొన సాగింది. జైహింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి

మిగతా 2వ పేజీలో..

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు





- రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారులతో సమిక్షలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం- నీలగిరివార్త :**
అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డుస్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి

మిగతా 2వ పేజీలో..


## 2న అసైన్డ్ పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

2 లో..

**ఖమ్మం - నీలగిరివార్త :**
జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు






- తొలి బడి అమ్మఒడి.. మలి బడి అంగన్‌వాడీ
- సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

**భద్రాద్రి కొత్తగూడెం- నీలగిరివార్త :**
తొలి బడి అమ్మ ఒడి అయితే మలి బడి అం గన్‌వాడీ బడి అని రాష్ట్ర మహిళా శిశు,సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డు వద్ద 6.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృదా చేయకుండా అంగన్‌వాడీ కేంద్రాలు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణులు కింద కూర్చోకుండా అన్ని కేంద్రాల్లో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పథకం కింద మంజూరైన రూ.74.64 లక్షల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎసే వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుంచి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యం



- విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా పయనం
- ఒక్కో ఇటుక పేరుస్తూ వస్తున్నాం
- సంపద సృష్టించడమే తెలుగుదేశం పార్టీ విధానం
- గొడ్డలిపోటు రాజకీయాలకు టిడిపి దూరం
- కష్టాలు చూసి బెదిరలేదు.. సవాళ్లకు పారిపోలేదు.
- ఉగ్రవాదులనే కాదు..ఆర్థిక ఉగ్రవాదులను తరిమి కొట్టాల్సిందే
- రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోపిడీ
- డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజు
- ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు
- కలసికట్టుగా సాగితే వైకాపా మటుమాయం తప్పదు
- కడప మహానాడు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగం



**కడప :**
విధ్వంసానికి గురైన రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఒక్కో ఇటుక పేరుస్తూ పునర్నిర్మాణానికి అంకితమై పని చేస్తున్నామని తెలుగుదేశం అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వైనాట్ గొడ్డలి పోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లెమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా అంటూ వ్యాఖ్యానించారు. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం

మిగతా 2వ పేజీలో..

# 2న అసైన్డ్ పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం - నీలగిరివార్త :**



జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

# అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలు చేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్ :** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజీరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్‌లో జోనల్ సైబర్ సెల్స్‌ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజీరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు.

# భారత్ బ్రహ్మోస్‌తో దెబ్బతిన్నాం

**మరోమారు అంగీకరించిన పాక్ ప్రధాని**

**న్యూఢిల్లీ :** భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధంలో ఇండియన్ ఆర్మీ ధైర్య సాహసాలు, తిరుగులేని వ్యూహాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇండియన్ ఆర్మీ మిస్సైల్స్ దాడులపై తాజాగా, పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమను ఊహించని దెబ్బ కొట్టిందని అన్నారు. మే 10వ తేదీన తమ ఆర్మీ భారత్‌పై దాడి చేయడానికి అంతా సిద్ధం చేసుకుందని, ఈలోపే భారత్ బ్రహ్మోస్ మిస్సైల్స్‌తో దాడి చేసిందని తెలిపారు. కీలక మిలటరీ బేస్‌లతో పాటు- ఎయిర్‌పోర్టుపై దాడి చేసిందన్నారు. పాకిస్తాన్ మిత్ర దేశం అజర్‌బైజాన్‌లో పర్యటిస్తున్న షహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# జూరాలకు అప్పుడే వరదపోటు

**భారీగా వరదనీటి రాకతో 12 గేట్లు ఎత్తివేత**

**గద్వాల :** కర్నాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయానికి భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఇప్పటివరకు 12 గేట్లు ఎత్తి దాదాపు 82వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మరోవైపు, కర్ణాటక, మహారాష్ట్రలలో కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టులో గురువారంఉదయానికి 6,900 క్యూసెక్కుల వరకు ఉన్న వరద నీరు.. మధ్యాహ్నానికి 80వేల క్యూసెక్కులకు పెరిగింది. సాయంత్రం అరు గంటలకు వరద 66వేల క్యూసెక్కులకు వరద పెరగటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.

# రాష్ట్రం పునర్నిర్మాణమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

తెలిసిన పార్టీ టీడీపీ. నా కష్టం నాకోసం కాదు. నన్ను నమ్మిన జనం కోసం పాటుపడుతున్నానని అన్నారు. మూడ్రోజుల కడప మహానాడు ముగింపు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ ఘడియలు అని హెచ్చరించారు.

# ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

**గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు..**

- ఉత్తమ చిత్రం - కల్కి
- ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
- ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
- ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
- ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
- ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
- ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
- ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
- ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
- ఉత్తమ సంగీత దర్శకుడు - బీమ్స్ (రజాకార్)
- ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు
- ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
- ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన)
- ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
- ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ)
- స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
- స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్)
- బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు)
- 2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
- బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్
- నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

# నీచ రాజకీయాలు బిజెపికి రావు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే.. పదినెలల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపై తనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్దంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**



నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్పు.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాక ముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని..కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

# రావు రాకకు మూడు రోజులు!

- ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు
- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియారావాలని ఆదేశాలు జారీచేసింది. అంతే కాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు.బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు.దీనిపై విచారణ జరిపిన కోర్టు ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారతకు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలాఉండగాతనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్‌రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటు-ంది.

# ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది

- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కైపోతారు, అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడరన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారనే భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జీకి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు.

# యుద్ధం ఎందుకు ఆపారు

మొదటి పేజీ తరువాయి

యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్థాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి

విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం... ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటీ-డీఏ పీవో రాహుల్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... కౌమార బాలికల్లో రక్తహీనత నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరుతో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాలో 50,269 మంది బాలికలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, సీపీవో సంజీవరావు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి స్వర్ణలత లెనీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బేటాబేటీ.. వాడివేడి!

మొదటి పేజీ తరువాయి

పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్టలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండాలంటే ట్వీట్లు- చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపించాలి. పార్టీ నడిపించే సత్తా మీకు లేదని నన్ను తప్పుబడుతున్నవారు ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలని అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు.తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగు తున్నాయని కవిత ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు..ఉన్న బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా. నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను.మామూలు నాయకురాలు కాదు. నాతో పెట్టుకుంటే తీపిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మావాళ్ళు కొందరు..సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటు న్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించు కుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist), Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం
30 -5 -2025





# చకిలం రంగారావు మృతికి తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి సంతాపం

**రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు.**



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

విశ్రాంత వీఆర్వో,వీఆర్వోసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చకిలం రంగారావు ఈరోజు ఉదయం ఐదు గంటలకు మరణించారు. వారి మరణానికి తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి మరియు వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ వారి అంత్యక్రియలో పాల్గొన్నారు. గతంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌లో తమతో పని చేసిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పోచంపల్లిరమణారావు గుర్తు చేసుకున్నారు.వారి మరణం వివిధ బ్రాహ్మణ సంఘాలకు మనస్థాపాన్ని కలిగించింది. వారి అంత్యక్రియలలోతెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీ నర్సింహా రావు ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు కానాలశ్యాం సుందర్రావు కస్పాశంకర్రావు,కొత్రాసతీష్, గూడజయరాం,చకిలంనాగేందర రావు, ఊరె ప్రసాద రావు, చెన్నూరి రంగారావు (ఆలగడప) దేవులపల్లి వేణుగోపాలరావు,దేవులపల్లి వెంకటేశ్వర రావు, తేజోప్రభ పత్రిక ఎడిటర్ సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి వెంకట ప్రభాకర్ రావు, ఈనాడు రిపోర్టర్ బోనగిరి చకిలం సురేందర్ రావు, కోవూరు సరళ దేవి, మాజీ మున్సిపల్ కమీషనర్ దేవులపల్లి శేషు కుమారి,కొప్పోలు రామేశ్వరరావు. పోచంపల్లి మధుసూదన రావు, నర్వ రఘు, వివిధ రెవెన్యూ సంఘాల నేతలు బ్రాహ్మణ సంఘాల నేతలు, చకిలం రంగారావు గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి

**దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం.**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి.**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంత్రి కొండా సురేఖతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అం శాలపై కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిం చిన మంత్రి పొంగులేటి హనుమకొండ నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85% ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు.

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ట్రక్ షీట్ సమస్య తన నియోజకవర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.

స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల పేర్ల జాబితాను కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు లేవని, వారికి అర్హతలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అందజేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కోతుల సమస్యకు పరిష్కారం చూపుతున్న మున్సిపల్ అధికారులు

**దశలవారీగా కోతుల నిర్మూలన**

**మూడు రోజులుగా కోతుల వడపోత**

**67 కోతులు పట్టివేత అమ్రాబాద్ ఫారెస్ట్ కు తరలింపు**

**ప్రజల నుండి కోతుల సమస్య**

**పరిష్కార దిశగా మున్సిపల్ అధికారుల అడుగులు**

**కోతులను పడతాం సంప్రదించాల్సిన నెంబర్ 9949560353**

**నెల్లూరు సుబ్రహ్మణ్యం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ ప్రజల నుండి కోతుల సమస్యలను పరిష్కరించాలని వినతులు రావడంతో మునిసిపల్ అధికారులు స్పందించి గత మూడు రోజుల నుండి నెల్లూరు నుండి కోతులను పట్టి తరలించే వారిని ఏర్పాటు చేశారు గత మూడు రోజులుగా దేవరకొండ పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బోనులో 67 కోతులను పట్టినట్లు దేవరకొండ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురగి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా కోతల పట్టే వారితో అన్ని వార్డులలో కోతులను పట్టడం జరుగుతుందని తెలిపారు. గత రెండు మూడు సంవత్సరాలుగా కోతులు విపరీతంగా పెరిగిపోయాయని పట్టణ ప్రజల పరిరక్షణమే మున్సిపల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పట్టిన కోతులను ఇక్కడే ఆహారం అందించి తదనంతరం అమ్రాబాద్ ఫారెస్ట్ కు రాతపూర్వకంగా అనుమతులతో పంపిస్తున్నట్లు తెలిపారు.ఖ

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో మొదటి స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా.

**కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన మంత్రులు..**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు.జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 3608 ఇండ్లు చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్-1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్-1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్- 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నాయి.ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

# సూర్య తండా వాసికి డాక్టరేట్

**డాక్టరేట్‌ని అభినంధించిన మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ నాయక్**

**మారుమూల గిరిజన తండా నుండి ఎదిగి డాక్టరేట్ పొందిన డాక్టర్ ఎన్. దశరథ్ నాయక్**

**కృషి పట్టుదల అచంచలమైన ఆత్మవిశ్వాసం ఉన్నత శిఖరాల వైపు**

**డాక్టరేట్ ని అభినందించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

అచంచలమైన ఆత్మవిశ్వాసం కృషి పట్టుదల ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయడానికి దోహదం చేసిందని దేవరకొండ మండలం సూర్య తండా మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ నాయక్ అన్నారు. దేవరకొండ మండలంలోని ఎమ్మెల్యే సొంత గ్రామమైన సూర్య తండా కు చెందిన డాక్టర్ ఎన్ .దశరథ్ నాయక్ డాక్టరేట్ పొందడం పట్ల మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.సూర్య తండా చెందిన తల్లిదండ్రులు నర్సింహ, రుక్మిణి కుమారుడు డా.ఎన్.దశరథ్ డాక్టరెట్ పొందిన సందర్భంగా సూర్య తండా మాజీ సర్పంచ్ నారాయణ నాయక్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తను ఎంబి. ఉన్నత పాఠశాల డీవీకే లో పదోవ తరగతి,, వెంకటేశ్వరా జూనియర్ కాలేజీ మల్లేపల్లిలో ఇంటర్, బి.టెక్ నల్ల మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల .ఎం.టెక్ జె ఎన్ టి యూ లో పూర్తి చేశారు.తక్కువ శక్తి వల్సిటోపీ: పైప్‌లైన్ విధానంతో జీడీ ఐ లాజిక్‌ని ఉపయోగించి శ్రమ అర్రే కోసం కాంపాక్ట్ డీకోడర్ యొక్క పనితీరు విశ్లేషణ చేశారు.పర్యవేక్షణ : ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరావు .ఉస్మానియా యూనివర్సిటీ నుండి,హైదరాబ్

# ప్రపంచ స్థాయికి తెలంగాణ విద్యా విధానం

**భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునే విధంగా యంగ్ ఇండియా స్కూల్స్**

**వెనకబడిన బలహీన వర్గాల కోసం నాణ్యమైన విద్యను అందుబాటులోకి**

**విద్య ద్వారానే భవిష్యత్తు తలరాతలు తీర్చిదిద్దొచ్చు**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



దేవరకొండ నీలగిరి వార్త:

గ్రామీణ ప్రాంత పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఒక అత్యాధునిక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నాం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం మార్కెట్ యార్డులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని కొలిముంతల పహాడ్ గ్రామ సమీపంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాల భవన నిర్మాణానికి త్వరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి మల్లు భట్టి విక్రమార్క తో శంకుస్థాపన చేయిస్తామని నియోజకవర్గంలో పాఠశాల మంజూరుకు అనుమతులు ఇచ్చిన ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ ఏడ్పుల గోవింద్ యాదవ్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ దొండేటి మల్లా రెడ్డి, యువ నాయకులు రమేష్ నాయక్, బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ ఏసిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ చోరీలను ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సీపీ సూచించారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

## అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని యువకులు ముందుకు వెళ్ళాలి

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి



నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 29:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకుని యువకులు ఉద్యోగరంగాలలో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నారు .నగల్ గిద్ద మండల పరిధిలోని శిఖర్ ఖాన గ్రామం లో గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత మారుమూల ప్రాంతమైన శిఖర్ ఖాన గ్రామం లో అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ చేసినందుకు దానికి నాకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు
బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అందరి వాడు వారు అణగారిన వర్గాల నుండి వచ్చినవారు అని వారికి వారి కష్టాలు అన్ని తెలుసని అందుకనే అణగారిన వర్గాల ప్రజల కోసం రాజ్యాగాన్ని రచించారని రిజర్వేషన్లు తెచ్చి ఎంతో మంది జీవితలో వెలుగులు నింపారని ఈ సందర్భంగా వారు అన్నారు,అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు ముందుకెళ్లాలని మంచి విద్య ఉపాధి అవకాశాలు పొందాలని ఈ సందర్భంగా వారు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు లండన్ లో బారిష్టర్ చదివారని అ సమయంలో లండన్ కి వెళ్లి చదివినారు అంటే ఆయనకు విద్య పట్ల ఎంత శ్రద్ధ ఉందో మనం అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యేఅన్నారు .ముఖ్యంగా మహిళలలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వారికి వివాహాలు చేయొద్దని వారి తల్లి తండ్రులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు వైద్యనాథ్, సంగశెట్టి, గుండె రావు పాటిల్, అనీల్ పాటిల్ మాజీ సర్పంచ్, మాణిక్యం, సంగన్న న్యాయవాది,గణపతి, నర్సింగ్,రమేష్,రాజు,సంతు,మరియు జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్ల వివాహానికి పూస్తే,మట్టెలు అందజేత

## 108 మంది కి పుస్తే,మట్టెలు అందజేస్తామన్న అయిత బాలచంద్రం లలిత దంపతులు..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు మద్దికుంట గ్రామానికి చెందిన తోట బిక్షపతి చిన్న లక్ష్మి ల కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టె లను శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఒకరని అన్నారు,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం వారికి ఉన్న సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు 30 మందికి పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,శ్రావణి, స్వరూప లు పాల్గొనడం జరిగింది.

# రాజన్న దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం అవివేకం

## వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గెస్ట్ హౌస్ లో రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయ పరిరక్షణ సమితి సమావేశం నిర్వహించి వేములవాడ రాజన్న ఆలయానికి గాని అభివృద్ధి గురించి చర్చిస్తామని రాజన్న పరిరక్షణ సమితితో మాట్లాడడం మరోవైపు దేవస్థానం ఈవో ద్వారా కెవిట్ నోటీస్ ఇవ్వడం ఏంటి..?దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం అవివేకం దేవాలయం అభివృద్ధికి వ్యతిరేకం కాదు ఇప్పటివరకు ఎలాంటి ప్లాన్ లేకుండానే ఆలయాన్ని మూసివేస్తామని అనడం సమంజసం కాదు అభివృద్ధిని అడ్డుకుంటామని ముందుగానే కోర్టు ద్వారా కెవిట్ నోటీసు ఎలా ఇస్తారు దేవాలయ అభివృద్ధి ఏ డిపార్ట్మెంట్ చేస్తుందో వెల్లడించాలీ .ఫైనల్ ప్లాన్ ను ప్రజలకు తెలియజేయాలి దేవాలయంలో జరిగిన అన్ని ధర్మశాలలకు ఏలాంటి పర్మిషన్ లేదు.అన్ని నిర్మాణాలపై కోర్టుకు వెళ్తాము అభివృద్ధి లో భాగంగా దేవాలయం లోపలి ఎలాంటి దేవత విగ్రహాలను ముట్టుకున్న ఊరుకునేది లేదు అని తెలిపారు కార్యక్రమంలో వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ రాజన్న పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట ఆనందం

## ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి



నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 29:

బీదబడుగు వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి సంజీవ రెడ్డి అన్నారు గురువారం సిర్గాపూర్ మండలంలోని బొక్కాస్ గావ్, అంతర్ గావ్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర%శీ% లోని ప్రజలకు ఇల్లు లేని పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలఓట్లు దండు కున్నారే తప్ప అభివృద్ధి ఏమి చేయలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీని నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలం దరికీ ఇల్లు నిర్మించి అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభు త్వందే అన్నారు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంమని పేదింటి కలను సహకారం చేసేందుకే ఇందిరమ్మ గృహ నిర్మాణలు లాంటి బ్రహుతర కార్యక్రమాలకు శ్రీకారం చుటిందని ఎమ్మెల్యే అన్నారు రాష్ట్రంలోని ప్రతి ఇళ్లు లేని పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో పని చేస్తున్న ప్రభుత్వనికి లబ్ది దారుల దీవెనలు మరింత ప్రోత్సహని అందిస్తున్నారని ఆయన అన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త నాయకుడు సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు కాగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో మా కుటుంబాలలో ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ సతీష్ తివారి ,హౌసింగ్ ఏఈ అంకుష్, ఎంపిడిఓ మల్సూర్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు , మనీష్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ పాటిల్, పండరినాథ్ పాటిల్, మాజీ ఎంపీటీసీ, రవిపటేల్ మాజీ సర్పంచ్,జైరాజ్,గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




## అధ్యక్షులు కోయినేని బాలయ్య ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ నూతనకార్యవర్గం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రోజున కాపు సంఘం భవనంలో చేశారు అధ్యక్షులు కోయినేని బాలయ్య ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాతో సత్కరించారు. నూతన కార్యవర్గం వారి వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి బింగి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి మల్లేశం ఉప్పుల దేవరాజు వరి లక్ష్మి నారాయణ నామాల శేఖర్ ఆకుల శ్రీనివాస్ కూరగాయల శంకర్ కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్ సంయుక్త కార్యదర్శి గా జయరపు శ్రీధర్ కార్యదర్శులుగా చిలుక దేవరాజు ఇప్పపుల వినోద్ బుట్టి రమేష్ రైకనపట అంజయ్య జాయింట్ కార్యదర్శిగా బోనాల శివ మీడియా కన్వీనర్ గా తొగరి కరుణాకర్ ముఖ్య సలహా దారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య నామాల లక్ష్మిరాజాం నామాల రాజేశం రామతీర్థం రాజు బింగి మహేష్ కోయినేని శ్రీనివాస్ కొల రామ్మూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. కుల అభివృద్ధి లక్ష్యమే ధ్యేయంగా పాటుపడాలని పిలుపు నిచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సదస్సు

## ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

## యెల్ల పోశెట్టి కోఆర్డినేటర్ బొడ్డు రాములు ను ఘనంగా సత్కరం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో యెల్ల పోశెట్టి బొడ్డు రాములు కు ఆత్మీయ పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ పెద్దపెల్లి నందు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు టీయూఎఫ్ టీవీ ఛానల్ రాష్ట్ర ప్రతినిధి వెంగళ భాస్కర్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ హన్మకొండ జిల్లా ఉద్యమ కళాకారుల అద్యక్షులు వెన్నమల్ల వెంకటేశం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నూనె రాజేశం తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు కేటాయింపు

## బీద ప్రజల ఆందోళన

రాజంపేట, మే 29 (నీలగిరి వార్త)





ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా, వాస్తవానికి అర్హులు ఇండ్లకు నోచుకోలేక, అనర్హులకు ఇండ్లు కేటాయించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కొండాపూర్ పంచాయతీ కార్యాలయం ఎదుట బీద ప్రజలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. చాకలి పోచవ్వ కుమారుడు స్వామి మాట్లాడుతూ, గ్రామ ఇందిరమ్మ కమిటీ సమావేశంలో 41 మంది ఎంపికయ్యారని, వారిలో 33 మందికి మంజూరైనట్లు సాంక్షన్ పత్రాలు వచ్చినప్పటికీ, మిగిలిన 8 మందికి ఇంకా రాలేదన్నారు. అయితే వెరిఫికేషన్ లిస్టులో 50% పైగా అనర్హుల పేర్లు ఉన్నాయని, నిజమైన అర్హులైన నిరుపేదలు తుడుచుకు పోయారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక బాధితురాలు సాకలి పోశవ్వ మాట్లా డుతూ, "ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేసి ఓట్లు వేయించుకున్నారు. ఇప్పుడు మరో విడతలో వస్తాయని ఊరించే మాటలు చెబుతున్నారు. మేము కూలిపోయే గుడిసెల్లో వర్షాకాలంలో నరకయాతన అనుభవిస్తున్నాం," అంటూ తన దుస్థితిని వర్ణించారు. ఇంటిలేని వారికి ఇండ్లు ఇవ్వకుండా, ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికి మంజూరు చేయడం ఏంటని ప్రశ్నిం చారు. అధికార పార్టీ నేతలు తమ అనుకూలవర్గాల పేర్లను లిస్టుల్లో చేర్చినట్టు ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ఈ విధంగా అవకతవకలు జరగడం రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు విరుద్ధమని గ్రామస్తులు మండిపడు తున్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో చిన్నపిల్లలతో జీవించే నిరుపేద కుటుంబాలు ఎలా బ్రతకాలో తెలియక ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును కలిసి, న్యాయంగా సర్వే నిర్వహించి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు.

# రైతులకు విత్తనాల పంపిణీ



రాజంపేట మే 29 (నీలగిరి వార్త)

రాజంపేట మండల కేంద్రంలోని సహకార సంఘం ఆవరణలో గురువారం జిలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సహకార సంఘం చైర్మన్ నల్లవెల్లి అశోక్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని 50 శాతం సబ్సిడీతో విత్తనాలను అందిస్తోందని తెలిపారు. 30 కేజీల విత్తన బస్తా ధర రూ.2137.50గా నిర్ణయించబడిందని, రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డుతో సహా హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్లు సురేశ్, బాలయ్య, సాయిబాబా, బాస్వాయా, మండల వ్యవసాయ అధికారిని శ్రుతి, సీఈఓ వెంకటేశ్వర శర్మతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నిజం చేస్తూ నిన్నటి రోజున ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం సంతోష దాయకమన్నారు అలాగే మన దేశ జవాన్లకు మద్దతుగా యుద్ద పరికరాలు సమకూర్చి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కు పునాదులు వేయడాన్ని గుర్తు చేశారు కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మిరాజాం మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడ%శీ% తో మోదీ కి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి అన్నం నరసయ్య బిల్ల కృష్ణహరి నేరెళ్ల సాయి బుర్ర మనీష్ కొన్నాల రఘుపతి బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న గడ్డం శ్రీనివాస్



నీలగిరి వార్త:-

పుణ్యశ్లోక లోకమాత రాణి అహల్య బాయి హొల్కర్ గారి 300 జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయం లో జరిగిన కార్యశాల లో పాల్గొనడం జరిగింది.

# కాసర్ల విహార్‌లో దొంగల హల్చల్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి లో వరుస చోరీలు స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నాయి.దేవునిపల్లిలోని కాసర్ల విహార్ ఫేస్-2లో అర్ధరాత్రి తర్వాత దొంగలు హల్చల్ చేశారు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.కాలనీలో నివాసం ఉంటున్న నర్సాగౌడ్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాడు.తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు.పోలీసులు క్లూస్ టీంతో చేరుకుని వివరాలు సేకరించారు.ఇంట్లో రూ.75వేల విలువైన టీవీని ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపారు.సీసీ ఫుటేజీలో చోరీకి పాల్పడిన దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి.అయితే కాలనీలో నెల రోజుల వ్యవధిలో మూడు ఇళ్లల్లో చోరీ జరిగిందని కాలనీవాసులు తెలిపారు.పోలీసులు పెట్రోలింగ్ చేయడం లేదని,పట్టణ శివారు ప్రాంతాల్లో నిఘా పెట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న మాజీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి రిటైర్డ్ ఐఏఎస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్నమాజీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి ముందుగా ఆలయ అర్చకులు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మండపములో అర్చకులు ఆశీర్వదించగా రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.వీరి వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

**లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు..**

**నిర్మించుకున్న ప్రతి ఇంటికి దశలవారీగా డబ్బులు వస్తాయి...**





నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్....

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. శుక్రవారం బాన్సువాడ లో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్వంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్రం లోని మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూ. లకే వంట గ్యాస్ సిలెండర్, సన్న బియ్యం, రుణ మాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రతీ నెల 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూ ప్రభుత్వం పేద వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దె చెల్లిస్తున్నారని, పెట్రోల్ బంక్ లను, సోలార్ పవర్ యూనిట్లను మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి 8 వేల కోట్లతో పథకాన్ని ప్రారంభించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో పిల్లలు పక్కదారి పట్టకుండా భద్రంగా చూసుకోవాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చూడాలని మహిళలకు తెలిపారు.

బాన్సువాడ శాసన సభ్యులు , ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించామని, ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. బీర్కూర్ మండలంలో 370, నసురుల్లాబాద్ మండలంలో 374 మందికి ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకొని దశల వారీగా 5 లక్షలు పొందాలని తెలిపారు. నిరుపేద మహిళలకు ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన స్టీల్, సిమెంట్ ముడి సరుకు మండల ధరల నియంత్రణ కమిటీలను వేయడం జరిగిందని, ఇసుక ఉచితంగా పొందవచ్చని కాని రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారుడు చెల్లించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తడిచిన గడ్డిని పరిశీలించిన ఆలయ ఈవో వినోద్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి గోవులకు కోడెలకు భక్తులు ఇచ్చిన వరి గడ్డిని ఆలయ అధికారులు సిబ్బంది సేవా సమితి సభ్యులు చేస్తున్న పనిని ఈవో వినోద్ రెడ్డి పర్యవేక్షించి తడిచిన వరిగడ్డిని ఆరబెట్టి సంరక్షించే ప్రయత్నం చేస్తున్నారు.అధిక మొత్తంలో వరి గడ్డి భారీ వర్షంతో తడిచిపోయింది. దీంతో గ్రాసాన్ని ఆరబెట్టి టార్పిన్ కవర్లతో కప్పి సంరక్షించే పనిలో నిమగ్నమయ్యారు. తిప్పాపురం గోశాలను సందర్శించి గోశాలలో ఉన్న వరి గడ్డి కట్టాలను పరిశీలించారు గోశాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ అకాల వర్షాలతో కొంతమేరకు ఇబ్బంది విషయం వాస్తవమేనని ప్రతిరోజు వేములవాడ రాజన్న ఆలయం సంబంధించిన రెండు గోశాలలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ పచ్చిగడ్డి వేస్తూ వాటిని సంరక్షిస్తున్నారని ఈవో వినోద్ అన్నారు. గోశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత మరిన్ని సౌకర్యాలు కోడెలకు గోవులకు అందుబాటులోకి వస్తాయన్నారు. గోశాలలో ఇబ్బందులు వర్షాభావం నేపథ్యంలో నీటిని తొలగించి బురద సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పలు సేవాసమితి సమితి సభ్యులు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తున్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్.**

**గతంలో రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా సిరిసిల్ల సిద్దిపేట్ ప్రథమ ప్రాధాన్యత ఉండేది**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని లింగంపేట్ మండలానికి 200 కోట్లతో మంజూరైన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఎల్లారెడ్డి నియోజకవర్గంకి రావడానికి శాసనసభ్యులు మదన్మోహన్ ఎంతో కృషి చేశారని గతంలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు ప్రాజెక్టు జరగాలంటే సిద్దిపేట్, సిరిసిల్లకు ఈ జిల్లాకు వస్తే కామారెడ్డి బాన్సువాడకు మాత్రమే వచ్చేవి . కానీ శాసనసభ్యులు మదన్మోహన్ వచ్చాక పరిస్థితి మారిందని ఇది వచ్చిన ఫస్ట్ ఎల్లారెడ్డికే వస్తుందని దీనివలన ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎడ్యుకేషనల్ హబ్ గా మారుతుందని. ఇంతే కాకుండా మొన్ననే ఎల్లారెడ్డిలో ఏటిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఐటిఐ కాలేజ్ భూమి పూజ చేయడం జరిగిందని. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి డివిజన్ పరిధిలోని ఉంటున్న హిందూ మరియు ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి డివిజన్ పరిధిలోని, గురువారం రోజున దేవనపల్లీ, మాచారెడ్డి, రామారెడ్డి, బిక్కనూరు, దోమకొండ, బీబీపేట, రాజంపేట మరియు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్న హిందూ మరియు ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి, ఎస్డిపిఓ కామారెడ్డి రావడం జరిగింది. సమావేశంలో మునిసిపల్, రెవెన్యూ, వెటర్నరీ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌ల నుంచి ప్రతినిధులు హాజరైనారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఏమనగా, రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా మరియు పండగ సమయంలో వివిధ శాఖల నుండి చేయాల్సిన పనులు, అందించాల్సిన సౌకర్యాల గురించి స్పష్టంగా వివరించడం జరిగింది. అంతేగాక అన్ని మజీద్ కమిటీ పెద్దలు, మాజీ కౌన్సిలర్‌లు, ఇతర మండలాల నుండి వచ్చిన వివిధ వర్గాల వారు పండుగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవడానికి తమ వంతు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది..

ఏఎస్‌పి మాట్లాడుతూ.. పండుగను ప్రశాంతముగా జరుపుకోవడానికి పోలీస్ డిపార్ట్మెంట్ నుండి పూర్తి సహకారం ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



చూస్తామని, అదేవిధంగా అన్య మతాల వారు పశువుల అక్రమ రవాణా కు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పోలీస్ వారికి చేరవేయాలి గాని, వాళ్ళే వాహనాలను ఆపడం, చెక్ చేయడం లాంటివి చేస్తూ, శాంతి భద్రత లకు విఘాతం కలిగించే విధముగా ప్రవర్తిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు ఉంటాయని తెలపడం జరిగింది. అంతేగాక చట్ట ప్రకారముగా అందరూ నడుచుకోవాలని, పోలీస్ వారికి సహకరించాలని తెలుపడం జరిగింది..

ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ, భిక్నూర్ సిఐ, దేవన్ పల్లి ఎస్సై, పట్టణ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా లేగ దూడల రవాణా

**మహారాష్ట్ర వ్యక్తులపై బిక్కనూర్ పోలీసులు కేసు నమోదు**





రాజంపేట (భిక్కనూర్) మే 29 (నీలగిరి వార్త)

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని బిక్కనూర్ టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌లో గురువారం పోలీసులు కఠిన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి పరిశీలించగా, అనుమతులు లేకుండా 11 మగ లేగ దూడలను అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పోలీసుల విచారణలో, ఈ దూడలను ఆదిలాబాద్ మార్కెట్‌లో కొనుగోలు చేసి సంగారెడ్డి మార్కెట్‌కు అమ్మకానికి తీసుకెళ్తున్నట్లు వెల్లడైంది. వాహన డ్రైవర్ మహమ్మద్ సమీర్, లేగ దూడల కొనుగోలుదారు వసీం అనే ఇద్దరూ మహారాష్ట్రకు చెందినవారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై బిక్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి. ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దూడలను సురక్షిత ప్రదేశానికి తరలించినట్లు తెలిపారు. బక్రీద్ సందర్భంగా అనుమతులు లేకుండా లేదా పరిమితికి మించి లేగ దూడలు, ఆవులను తరలిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్...

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషితో మన ఎల్లారెడ్డి నియోజకవర్గానికి 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని అన్నారు.మన ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో గొప్ప అడుగు పడిందన్నారు. ప్రజల ఆవశ్యకతలను ముందుంచుకొని, విద్యారంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే గారు శ్రీ మదన్ మోహన్ గారి కృషి ప్రయత్నాల ఫలితంగా రూ.200 కోట్ల నిధులతో "యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్"ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లారెడ్డికి సాంక్షన్ చేసిందన్నారు.ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయ్యాయి అని తెలిపారు. ఈ స్కూల్ ద్వారా పేద కుటుంబాల్లోని విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్య అందుబాటులోకి రానుంది.ఇది మాత్రమే కాకుండా రూ.70 కోట్లతో "అడ్వాన్స్ టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ కూడాలి మన నియోజకవర్గంలో ఏర్పాటవుతోందన్నారు..

ఈ రెండు ప్రాజెక్టులు కలిపి...విద్యలో ఎల్లారెడ్డిని రాష్ట్రంలో మోడల్ గా నిలిపే దిశగా మదన్ మోహన్ గారి విజన్ స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విద్యా విప్లవానికి నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు రుణపడి ఉంటారని వెల్లుట్ల సంతోష్ కుమార్ తెలిపారు.

## ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలలో ఇందూరు భేష్

**- ఉమ్మడి జిల్లా సమీక్షలో జిల్లా ఇంచార్జి మంత్రి కితాబు**

**- భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం**

**- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

యాసంగి -2025 సీజన్‌లో వరి ధాన్యం సేకరణతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిజామాబాద్ జిల్లా ముందంజలో నిలువడం అభినందనీయమని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల పనితీరు ఎంతో భేషుగ్గా ఉందని ప్రశంసించారు. గురువారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీతో కలిసి ఇంచార్జి మంత్రి జూపల్లి కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. యాసంగిలో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, భూభారతి అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు తాగునీరు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. శాసన సభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, ధన్పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అన్ని శాఖలకు చెందిన ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా అంశాల వారీగా వివరాలను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ జిల్లాలో యాసంగిలో 4 .19 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయగా, 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. దీంతో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని 700 కొనుగోలు కేంద్రాల ద్వారా లక్ష్యానికి మించి ఇప్పటివరకు 8.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిపామని తెలిపారు. ఇందులో 80 శాతానికి పైగా 7.27 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం ఉందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 1907 కోట్లు కాగా, రైతుల ఖాతాలలో రూ. 1816 కోట్ల బిల్లు మొత్తాలను జమ చేయడం జరిగిందన్నారు. మరో 90 కోట్ల బిల్లు మొత్తాలను మూడు రోజులలో జమ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముందస్తు రుతుపవనాల రాక వల్ల కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం కొంత వరకు తడిసిందని, అయినప్పటికీ తడిసిన లక్షా 36 వేల బస్తాల ధాన్యాన్ని సైతం రైతుల నుండి సేకరించి మిల్లులకు తరలించామని అన్నారు. ఇంకనూ 60 వేల వరకు ధాన్యం బస్తాలను మిల్లులకు చేర్చాల్సి ఉందని వివరించారు. గత సంవత్సరం యాసంగిలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయగా, ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో సేకరించామని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.77 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించామని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వివరించారు. 116 మిల్లులకు ధాన్యం నిల్వలను కేటాయించామని, రైతులకు 822 కోట్ల రూపాయల మేర బిల్లుల చెల్లింపులు జరిపామని, గతేడాది కంటే ఈసారి యాసంగిలో 30 శాతం అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. దీనిపై ఇంచార్జి మంత్రి జూపల్లి స్పందిస్తూ, ధాన్యం సేకరణలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపడం వల్ల పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరిగిందని, ప్రభుత్వం సన్నాలు క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తుండడం వల్ల రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారని హర్షం వెలిబుచ్చారు. ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరినందున, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు కూడా సజావుగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించి సకాలంలో మిల్లింగ్ జరిగేలా చూడాలన్నారు. కాగా, ఇదివరకు ధాన్యం నిల్వలు కేటాయించినప్పటికీ సీ.ఎం.ఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించడంలో విఫలమైన రైస్ మిల్లర్ల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ రికవరీ యాక్టుతో పాటు నిబంధనల మేరకు కేసులు నమోదు చేయాలని, అవసరమైతే సదరు మిల్లులను వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యకు తీసుకోవాలని ఆదేశించారు. డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై చర్చ సందర్భంగా, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మినహా మిగతా సెగ్మెంట్లలో ఆశించిన విధంగా మంజూరీలు ఉన్నాయని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాలో 3569 మందికి ఇళ్లను మంజూరు చేయగా, 991 మంది నిర్మాణాలను ప్రారంభించారని, 454 నిర్మాణాలు బేస్మెంట్ దశను, 60 మంది గోడల నిర్మాణ దశలను పూర్తి చేసుకోగా వారికి నిబంధనలకు అనుగుణంగా డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని అన్నారు. కాగా, లబ్ధిదారులకు ఇసుక, మొరం వంటివి అందుబాటులో ఉండేలా చూడాలని, ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. గత ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ. 6 వేల కోట్ల సబ్సిడీని, మరో రూ. రెండు వేల కోట్లు బ్యాంకు లింకేజీ కింద అందిస్తున్నామని అన్నారు. రైతులకు 22 వేల కోట్ల రుణ మాఫీ వర్తింపజేశామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 మాసాలలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తేవడం జరిగిందన్నారు. కాగా, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి, నిరుద్యోగ యువతకు బాసటగా నిలువాలని ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ఇప్పటికే పైలెట్ మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసినందున, జూన్ 3 నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు.

కాగా, నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లో స్లమ్ ఏరియాలలో నివసించే నిరుపేదలకు భూ సేకరణ జరిపి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిని గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా, తక్కువ ధరకు ముడి సరుకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తాగునీటి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు అంశాలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఆలయంలో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని బట్టల బజారు శ్రీ బాలనగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వారి పేర్ల మీద అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు కొండా దంపతుల పేరు మీద చేయించినట్లు తెలిపారు.కొండా దంపతులు ఆయురారోగ్యాలతో ఉండి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కత్తెర శాల వేణుగోపాల్, మడిపల్లి కృష్ణ,జారతి రమేష్, తోట వేణు, కురిమిళ్ళ సంపత్, చిట్టి మల్ల రమేష్,మబ్బు ప్రవీణ్, కార్పొరేటర్లు తేజస్విని శిరీష్,భోగి సువర్ణ సురేష్,బసవరాజ్ కుమార్ స్వామి, ముష్కమల్ల అరుణ సుధాకర్,ధనలక్ష్మి, రాజమణి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి: జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్..

ప్రజల్లో భద్రతభావం పెంపొందించడమే పోలీసుల ముఖ్య ధ్యేయం.

ప్రజలు ఎల్లప్పుడూ శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని కోరుకుంటారు .

ప్రజల ద్వారానే ముందస్తు సమాచారాన్ని సేకరిస్తూ ఉండాలి. తద్వారా నేరాల నియంత్రణ మరియు ఛేదన చేయవచ్చు.

పాత నేరస్తులే తరచూ నేరాలకు పాల్పడుతున్నారు. వారి ప్రతీ కదలికపై నిఘా ఉంచాలి.

రోడ్డు ప్రమాదాల మరియు సైబర్ నేరలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి విలువైన ప్రాణాలను, డబ్బును కాపాడాల్సిన భాద్యత పోలీసులదే.

వాహణాలపై పెండింగ్ చలన్స్ అందరూ చల్లించవలసిందే.

నేరస్తులపై కఠినంగా వ్యవహరించడం, బాధితులకు అండగా నిలవడం పోలీసింగ్.

ప్రతీగ్రేవ్ కేసును జిల్లా యస్పి మానిటర్ చేస్తూ, నేరస్తుడికి కచ్చితముగా శిక్ష పడే విధంగా కేసు విచారణ పర్సనల్ గా చూడటం ప్రశంసనీయం.

కామారెడ్డి జిల్లా పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శాంతి భద్రతల గురించి అద్భుతంగా పనిచేస్తున్నారు.

సీఈఐఆర్ ద్వారా మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే,కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం అభినందనీయం

తెలంగాణ పోలీసు శాఖ దేశములోనే సాంకేతికత ఉపయోగములో ప్రథమ స్థానంలో ఉందని తెలిపినారు. జితేందర్, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్, ఐపీఎస్ ముందుగా పోలీసు వందనం స్వీకరించిన తర్వాత జిల్లాల పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. తదుపరి కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, మరియు నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు జిల్లా పోలీసులు ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు.డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ డివిజనల్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి వారి ఏరియాలో జరుగతున్న నేరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ముఖ్యమైన కేసుల వివరాలు,వాటి పురోగతి నేరాల నివారణకు చేపట్టిన చర్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం అని స్పష్టం చేశారు. ప్రజలలో వారు సురక్షితంగా ఉన్నాము అన్న భావన కలిగేలా పోలీసింగ్ జరగాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండటం ద్వారా వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడమే కాకుండా నేరాలుకూడా తగ్గించవచ్చు అని తెలిపారు.అదే విధముగా ప్రతి కేసులో సమర్థమంతమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల నమ్మకాన్ని పెంపొందిచవచ్చని అన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ, రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు, ట్రాఫిక్ నియమాల పై మరియు సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని కొనియాడారు. ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారం తో నేరాలను ప్రివెంటివ్ చెయ్యాలని, తరచు ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారే మరలా నేరాలు చేస్తున్నారు కావున వారి పై నిరంతర నిఘా ఉండాలని




అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మల్టీ జోన్-1 ఐజిపి,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ , నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపిఎస్, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డిఎస్పిలు శ్రీనివాస్ , విఠల్ రెడ్డి,యాకూబ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్, సీఐలు, ఆర్ఐలు,

# ప్రత్యామ్యయ వాల్వు ఏర్పాటు చేయాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద వాల్వు మరమత్తు పనుల పరిశీలన.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రస్తుతం కొనసాగుతున్న వాల్వు తో పాటు ప్రత్యామ్యయ వాల్వు ఏర్పాటు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా పరిధి 24 వ డివిజన్ లోని మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న వాల్వు మరమత్తు పనులను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద వాల్వు మరమత్తు లకు గురైన ప్రతి సందర్భం లో పక్కనే ఉన్న 11, 28, 29 డివిజన్ లలో ఆవాసాలకు నీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇందుకోసం ప్రత్యామ్యయ వాల్వు ఏర్పాటు చేయడం తో పాటు పిల్లలకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా వాల్వు పైన గ్రిల్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఏ ఈ హబీబ్ మొజామిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ వర్క్ ఇన్స్పెక్టర్ లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణులు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్వర్యంలో వరంగల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో కేంద్రం లోని బీజేపీ ప్రొత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాని మోడీ పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ మద్దతు ధర పెంచుతూ అన్నదాతలకు శుభవార్త చెప్పిన మన కేంద్ర ప్రభుత్వం మోదీ సర్కారు.ఈ ఏడాదిలో 14 ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచుతూ నిర్ణయం,

ప్రతి నిత్యం రైతన్నలకు అండగా నిలుస్తున్న కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం ఆది మోదీ వల్లనే సాధ్యమైంది అని అన్నారుఅన్నదాతకు మోదీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు వరి మద్దతు ధర పెంపుతో క్వింటాకు రూ.2,369 ఎంఎస్పీకై రూ. 2.70 లక్షల కోట్ల కేటాయింపు రైతులకు వడ్డీ రాయితీకై రూ. 15,642 కోట్ల నిధులు పెట్టుబడిపై రైతులకు 50% లాభం ఉండేలా నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు గతేడాదితో పోలిస్తే.. ఎంఎస్పీ పెరిగిన పంటల వివరాలు వరి సాధారణ, గ్రేడ్-ఏ కి క్వింటాలు రూ.69 పెంపు జొన్నలు క్వింటా రూ. 328 పెంపు సజ్జలు క్వింటా రూ.150 పెంపు రాగులు క్వింటా రూ.596 పెంపు మొక్కజొన్న క్వింటా రూ.175 పెంపు కంది పప్పు క్వింటా రూ.450 పెంపు పెసర్లు క్వింటా రూ.86పెంపు మినుములు క్వింటా రూ.400 పెంపు




వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు పొద్దుతిరుగు క్వింటా రూ.441 పెంపు సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు కుసుములు క్వింటా రూ.579 పెంపు ఒలిసెలు క్వింటా రూ.820 పెంపు పత్తి క్వింటా రూ.589 పెంపు అని అన్నారు కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అద్యక్షులు బైరి నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, %జుఖఎం%చైర్మన్బుద్ధె శ్రీనివాస్, %జుఖఎం% వైస్ చైర్మన్ మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కనుకుంకట్ల రంజిత్, ఎరుకల రఘునరెడ్డి, గడ్డల కుమార్, మాచర్ల దీనదయాళ్, బైరి శ్యామ్, ఆడెపు వెంకట్, ఎనుముల రాజు, రైతులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నిజం చేస్తూ నిన్నటి రోజున ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం సంతోష దాయకమన్నారు అలాగే మన దేశ జవాన్లకు మద్దతుగా యుద్ధ పరికరాలు సమకూర్చి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కు పునాదులు వేయడాన్ని గుర్తు చేశారు కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మీరాజాం మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడ%శీ% తో మోదీ కి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి అన్నం నరసయ్య బిల్ల కృష్ణాహరి నేరెళ్ల సాయి బుర్ర మనీష్ కొన్నాల రఘుపతి బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఎంసిపిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలు

**ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తాం.**

**ఎంసిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి నర్ల చంద్రశేఖర్.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాలు పోగుల ఆగయ్య నగర్ లో ఈనెల 26వ తేదీన ప్రారంభమైన ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 27న 28 తేదీలలో 16 జిల్లాల నుండి పాల్గొన్న 231 అందులో మహిళ ప్రతినిధులు 29 మంది ప్రతినిధులతో ఉత్సాహపూరితంగా జరిగినవి.ఈ సందర్భంగా 28వ తేదీన రైతుల డిమాండ్లపై వరంగల్ నగరంలో నిర్వహించిన రైతు ప్రదర్శన రైతు బహిరంగ సభలు బ్రహ్మాండంగా విజయవంతమైన తెలంగాణ ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ నూతన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. వరంగల్ నగరం వెంకట్రామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో ఈరోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభల తీర్మానాలను.తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని చంద్రశేఖర్ గారు ప్రకటించారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించిన బిజెపి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఫలితంగా కార్మిక ,కర్షక, విద్యార్థి, ఉద్యోగ మేధావులలో సైతం ప్రభుత్వంపై పెరిగిపోతున్న అసంతృప్తి నుండి ప్రజల దృష్టి మళ్లీంచేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్తో యుద్ధం ప్రకటించి ప్రజలలో దేశభక్తిని రెచ్చగొట్టడం ఆపరేషన్ కగారు పేరుతో ఈ దేశ పౌరులను సభ్యులను వేటాడి చంపి కనీసం చంపబడ్డ వారి శవాలను వారి కుటుంబ సభ్యులకు కూడా ఇవ్వకుండా పోలీసులతో తగలబెట్టించడం లాంటి చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటేనే పౌరులు బదిరిపోయే విధంగా చేస్తూ కేంద్ర పాలకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు వీరిని ఇలాగే వదిలేస్తే ఈనాడు ఏజెన్సీ ఆదివాసులపై గురిపెట్టిన ఆపరేషన్ ఆ తర్వాత కాలకమేనా గ్రామీణ మైదాన ప్రాంత ప్రజలపై కొనసాగే ప్రమాదం లేకపోలేదని ఆ ప్రమాదాన్ని అడ్డుకునే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉన్నదని అందుకు ప్రజలను సమీకరించాలంటే ఆ ప్రజలకు నమ్మకాన్ని కలిగించేందుకు ముందు దేశంలోని కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలని అందుకు పెద్ద కమ్యూనిస్టు పార్టీలైన సిపిఎం సిపిఐ చొరవ తీసుకోవాలని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరములు పరిపాలించి ప్రజా అసంతృప్తిని కెసిఆర్ మూటగట్టుకుంటే ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అదే స్థాయిలో అసంతృప్తిని ఎదుర్కొంటున్నది ఈ ప్రభుత్వ పని విధానము ఇలాగే ఉంటే ఈ అసంతృప్తిని బిజెపి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నది అదే గనుక జరిగితే తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అవుతుందని అలా జరగకూడదు అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలలో మాత్రమే ప్రజాపాలన అనకుండా ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు..కల్తీ విత్తనాలు ఎరువులు పురుగుమందులను తయారు చేసేవారి విక్రయించే వారి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా కొత్త విత్తన చట్టం చేసి అమలు చేయాలి రైతులు కౌలు రైతుల ప్రభుత్వ ప్రైవేటు రుణాలన్నిటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రద్దుచేసి కొత్త అప్పులు ఇచ్చే విధంగా మొదలగు తీర్మానాలను మహాసభ ఆమోదించింది.నూతన రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ కార్యదర్శిగా ఎన్ చంద్రశేఖర్ కార్యదర్శివర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాసరెడ్డి మోర్తాల చందర్ రావు సింగతి సాంబయ్య పానుగంటి నరసయ్య మాదం తిరుపతి మాడిశెట్టి అరుణ్ కుమారులు.రాష్ట్ర కమిటీ సభ్యులుగా తాటికొండ రవి, సంద గణేష్, మాలోతు రాజేష్ నాయక్, పెద్ది సూరి, నాచారం శేఖర్ మరో ముగ్గురుని భవిష్యత్తులో కో ఆప్షన్ సభ్యులుగా చేసుకోవాలని బాషికార్ల బాబు ని శాశ్వత ఆహ్వానితులుగా నిర్ణయిస్తూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించనైనది.

# ఘనంగా కొండా దంపతుల పెళ్లిరోజు వేడుకలు





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

కొండా దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ చౌరస్తాలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు పెళ్లి రోజు సందర్భంగా వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి పేదలకు కుట్టు మిషిన్లు పంపిణీ చేసి వరంగల్ నగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికులకు సుమారు 1000 మందికి బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ చౌరస్తాలో పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి వరంగల్ నగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికులకు 1000 మందికి బట్టలు పంపిణీ చేసినట్లు భారీ కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్ని విధాల పెద్ద మొత్తంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీనివాస్, జారతి రమేష్, కత్తెర శాల వేణుగోపాల్, మడిపల్లి కృష్ణ, మోసిన్, భాషపాక సదానందం, తోట వేణు, కురిమిళ్ళ సంపత్, మబ్బు ప్రవీణ్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, కత్తెరసాల శ్రీధర్, కోడం శివకృష్ణ, కార్పొరేటర్లు బసవరాజ్ కుమార్ స్వామి, గుండు చందనా పూర్ణచందర్, ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ సురేష్, వాస్కుల బాబు, బాల్నే సురేష్ ,మాజీ కార్పొరేటర్లు కెడల పద్మ, కేడల జనార్ధన్, బాసాని శ్రీనివాస్, ఎలగం సత్యనారాయణ , ముక్తార్ పాషా, మహిళా నాయకురాలు సునీత ధనలక్ష్మి రాజమణి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటీవల బదిలీ పై మామునూరుకు వచ్చిన ఏసిపి ఎన్. వెంకటేష్

**తెలంగాణ కాటన్ కార్పొరేషన్ మేనేజర్**

**మోహిత్ శర్మ లను సన్మానించిన.**

**వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్**

**ఇండస్ట్రీ సభ్యులు.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వ పరిపాలన విధానంలో భాగముగా ఎన్. వెంకటేష్ ఖమ్మం నుండి బదిలీ అయి మామునూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్గా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో మోహిత్ శర్మ గంగానగర్ రాజస్థాన్ నుండి బదిలీ అయి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు శ్రీ బొమ్మినేని రవీందర్ రెడ్డి గురువారం రోజున వారి వారి ఆఫీసులలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు శాలువాలతో సత్కరించి స్వాగతించినారు. ఇట్టి కార్యక్రమమునకు వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ , కోశాధికారి అల్లె సంపత్, వరంగల్ ఉమ్మడి జిల్లా



కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి వీరా రావు , గౌరవ సలహాదారు దుగ్యాల గోపాల్ రావు , ప్రతినిధి కూకట్ల సత్యనారాయణ , సంయుక్త కార్యదర్శులు వెలగా రామ్మోహన్ , కట్కూరి శ్రీమన్నారాయణ పాల్గొనినారు.

# జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న గడ్డం శ్రీనివాస్



నీలగిరి వార్త:-

పుణ్యశ్లోక లోకమాత రాణి అహల్య బాయి హొల్కర్ గారి 300 జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయం లో జరిగిన కార్యశాల లో పాల్గొనడం జరిగింది.

# కాసర్ల విహార్‌లో దొంగల హల్చల్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి లో వరుస చోరీలు స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నాయి.దేవునిపల్లిలోని కాసర్ల విహార్ ఫేస్-2లో అర్ధరాత్రి తర్వాత దొంగలు హల్చల్ చేశారు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.కాలనీలో నివాసం ఉంటున్న నర్సాగౌడ్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాడు.తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు.పోలీసులు క్లూస్ టీంతో చేరుకుని వివరాలు సేకరించారు.ఇంట్లో రూ.75వేల విలువైన టీవీని ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపారు.సీసీ ఫుటేజీలో చోరీకి పాల్పడిన దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి.అయితే కాలనీలో నెల రోజుల వ్యవధిలో మూడు ఇళ్లల్లో చోరీ జరిగిందని కాలనీవాసులు తెలిపారు.పోలీసులు పెట్రోలింగ్ చేయడం లేదని,పట్టణ శివారు ప్రాంతాల్లో నిఘా పెట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.